నమస్తే తెలంగాణ
DISTRICT SUPPLEMENT
# హైదరాబాద్
శుక్రవారం 3 నవంబర్ 2023
FRIDAY, NOVEMBER 3, 2023
HYDERABAD
పేజీలు PAGES : 16

## పేదల అక్షయ పాత్ర
# అన్నపూర్ణ




- 10.88 కోట్ల మంది ఆకలి తీర్చిన భోజన కేంద్రాలు
- 2014 నుంచి నేటి వరకు రూ.216 కోట్లు ఖర్చు
- దేశంలోనే అతిపెద్ద ఆహారం పథకంగా గుర్తింపు
- కరోనా సమయంలో 2.29కోట్ల మందికి ఉచితం
- ప్రభుత్వ దవాఖానాల్లోనూ మూడు పూటల భోజనం

సెంటర్ స్ప్రెడ్‌లో..

## నామినేషన్ల పర్వం..
# సర్వం సిద్ధం

- నేటి నుంచి 10వ తేదీ వరకు
- పకడ్బందీగా ఎన్నికల కోడ్ అమలు
- అడుగడుగునా నిఘా పెంపు
- ఆర్వోలను సిద్ధం చేసిన ఎన్నికల అధికారులు



II

# బీఆర్ఎస్‌దే అధికారం

- హ్యాట్రిక్ సీఎంగా కేసీఆర్
- కాంగ్రెస్‌ది గ్లోబల్ ప్రచారం
- మంచే గెలుస్తోంది.. ధర్మమే నిలుస్తుంది
- అన్ని సర్వేల్లో బీఆర్ఎస్‌కు 75-80 సీట్లు
- మల్కాజిగిరిలో మైనంపల్లి ఓటమి ఖాయం
- వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి హరీశ్‌రావు
- మైనంపల్లి కాదు.. మైనంపిల్లి: మంత్రి మల్లారెడ్డి

I




ఉప్పల్ బూత్ కమిటీ సమావేశంలో మంత్రి కేటీఆర్‌కు స్వాగతం పలుకుతున్న బీఆర్ఎస్ అభ్యర్థి బండారు లక్ష్మారెడ్డి



# ఇంటింటికీ బీఆర్ఎస్

## 25 రోజులు.. ఇండ్లు

- ప్రతి వంద ఓటర్లకు ఒక సభ్యుడు
- బూత్ కమిటీ సభ్యుల ప్రచారం
- ఉప్పల్.. ఓ మినీ ఇండియా
- ఎంపీగా రేవంత్ చేసింది శూన్యం
- రూ.2 వేల కోట్లతో ఉప్పల్ అభివృద్ధి
- ప్రభుత్వ పథకాలు, అభివృద్ధి పనులు వివరించండి
- బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, మంత్రి కేటీఆర్
- ఉప్పల్ నియోజకవర్గ బూత్‌కమిటీ సభ్యుల సమావేశం

III



అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో ఈ 25 రోజులు చాలా కీలకమని, బూత్ కమిటీ సభ్యులంతా ఇంటింటికీ వెళ్లి బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన అభివృద్ధి గురించి ప్రచారం చేయాలని బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, మంత్రి కేటీఆర్ పిలుపునిచ్చారు. ప్రతి వంద ఓటర్లకు ఒక బూత్ సభ్యుడు.. అంటే 25 ఇండ్లకు ఒక సభ్యుడు పోయి ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి పనులను వివరించాలని చెప్పారు. గురువారం ఉప్పల్ నియోజకవర్గం బీఆర్ఎస్ అభ్యర్థి బండారు లక్ష్మారెడ్డి నేతృత్వంలో మల్లాపూర్‌లో జరిగిన బూత్ కమిటీ సభ్యుల సమావేశంలో మంత్రి కేటీఆర్ ప్రసంగించారు. ఉప్పల్ .. ఓ మినీ ఇండియా అని, బీఆర్ఎస్ అభ్యర్థిని భారీ మెజార్టీతో గెలిపిస్తే వచ్చే ఐదేండ్లు ఉప్పల్ అభివృద్ధి కోసం బండారు లక్ష్మారెడ్డి పని చేస్తారని చెప్పారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో 2వేల కోట్లతో ఉప్పల్‌ను అభివృద్ధి చేశామని, మల్కాజిగిరి ఎంపీగా రేవంత్ రెడ్డి ఇక్కడ చేసిందేమీ లేదని విమర్శించారు. మూడోసారి అధికారంలోకి వచ్చాక ఈసీఐఎల్ వరకు మెట్రో రైలు విస్తరణకు ప్రణాళికలు సిద్ధమవుతున్నాయని చెప్పారు.

**- సిటీబ్యూరో, నవంబర్ 2 (నమస్తే తెలంగాణ)**

- మల్కాజిగిరిని దత్తత తీసుకుంటా




మల్కాజిగిరిలో అభివాదం చేస్తున్న మంత్రి హరీశ్‌రావు, మల్కాజిగిరి బీఆర్ఎస్ అభ్యర్థి మర్రి రాజశేఖర్‌రెడ్డి



## పజ్జన్నా.. నీ ఓటు నాకే పడాలి

సనత్‌నగర్ నియోజకవర్గం మోండా డివిజన్‌లో ఎన్నికల ప్రచారంలో భాగంగా టకారబస్తీలోని డిప్యూటీ స్పీకర్ టి. పద్మారావుగౌడ్ ఇంటికి వెళ్లి ఓటు అభ్యర్థిస్తున్న మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్, చిత్రంలో సికింద్రాబాద్ పార్లమెంట్ బీఆర్ఎస్ ఇన్‌చార్జి తలసాని సాయికిరణ్ యాదవ్ తదితరులు